## బతుకమ్మ పండుగ ప్రత్యేకం





సిరిసిల్ల టౌన్ : అన్ని పండుగల కంటే మహిళలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకం. పండుగ వచ్చిందంటే అన్ని కుటుంబాల సభ్యులు ఒకేచోట చేరుతారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ ఉయ్యాల పాటలతో లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడటం మధురానుభూతి మిగుల్చుతుంది. ప్రతిసారి హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు వస్తాను. అందరితో కలిసి బతుకమ్మ ఆడి మానేరులో నిమజ్జనం చేస్తాం. – చింతోజు అనూష, సిరిసిల్ల

## తొమ్మిది రోజులు ఆనందంగా



సిరిసిల్ల టౌన్ : బతుకమ్మ పండుగ సామూహికంగా జరుపుకునే సంబరమే కాదు అందరి ఇళ్లలో బాంధవ్యాలను పెంచుతుంది. ఆడపిల్లలకు విలువ ఇవ్వాలనే సందేశం ఈ పండుగలో ఉంది. తొమ్మిది రోజులు తోటి మహిళలతో బతుకమ్మ ఆటలతో సరదాగా ఉంటాం. సంస్కృతి సంప్రదాయానికి బతుకమ్మ ప్రతీక – ఎం. సుజాత , సిరిసిల్ల

## అడవిపూలను తీసుకొచ్చి



అడవిపూలను తీసుకొచ్చి గౌరమ్మగా పేర్చి అమ్మవారిగా కొలవడం తెలంగాణ మహిళల ప్రత్యేక సంప్రదాయం. ఆడపడుచులు ప్రకృతిని, అమ్మవారి గొప్పదనాన్ని వర్ణిస్తూ బతుకమ్మ పాటలతో ఆడటం హాయిని గొలుపుతుంది. బతుకమ్మ సంబరాలు సిరిసిల్లలో అద్భుతంగా జరుగుతాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొంటారు. – కామినేని కవిత, సిరిసిల్ల

## క్లుప్తంగా

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి పరామర్శ



సిరిసిల్ల: రాష్ట్ర పౌరసరఫరా శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతిచెందారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మంత్రి ఉత్తమ్‌రెడ్డిని పరామర్శించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ



షణ్ముఖ

వేములవాడ: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిబాపూలే కాలేజీలో చదువుతున్న వేములవాడకు చెందిన పంపరి షణ్ముఖ ప్రియా ఎస్జీఎఫ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జగిత్యాలలో ఈనెల 3న జరిగిన పోటీల్లో అండర్–19 స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది.

### బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సభ్యత్వం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడరూరల్: దేశ సమగ్రత, సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి డా. చెన్నమనేని వికాస్ దీప అన్నారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం సూచనమేరకు నియోజకవర్గంలో ఎక్కువశాతం సభ్యత్వ నమోదయ్యేలా చూస్తున్నామని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. అనంతరం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ కార్డులు అందజేశారు. మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, మాజీ ఎంపీపీ బండ మల్లేశం, ప్రధాన కార్యదర్శులు చెట్టిపల్లి రవీందర్, పరమేశ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### విప్‌ను కలిసిన తోట రామ్‌కుమార్

వేములవాడ: దుబాయ్ పర్యటనలో ఉన్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌ను ప్రముఖ ఎన్ఆర్ఐ తోట రామ్‌కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా అక్కడి ఏర్పాట్లపై కాసేపు చర్చించుకున్నారు.

### వివరాల సేకరణ



వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ మారుతి రెడ్డి

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుమ్మరి గంగనర్సవ్వ క్యాన్సర్‌తో బాధపడుతోంది. సోషల్‌మీడియా ద్వారా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా విషయం తెలుసుకున్నారు. కలెక్టర్ ఆదేశాలమేరకు ఆదివారం తహసీల్దార్ మారుతి రెడ్డి సిబ్బందితో కలిసి బాధితురాలి వివరాలు సేకరించారు. సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, భాస్కర్, ఏఎస్ఎం మంజుల ఆశాకార్యకర్తలు ఉన్నారు.

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లో ఆదివారం పరిసరాల పరిశుభ్రత, సంక్షేమ పథకాలు, డ్రగ్స్, గంజాయి నిషేధంపై సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపైచ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడుపుల గణేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిరిసిల్లటౌన్: సుభాష్‌నగర్‌లో అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న దుర్గామాత



కోనరావుపేట: మహాలక్ష్మి అవతారంలో..



చందుర్తి : బండపల్లిలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

## కుంకుమపూజలు.. అన్నదానాలు

సిరిసిల్ల టౌన్/ సిరిసిల్ల కల్చరల్/కోనరావుపేట/ముస్తాబాద్/ ఎల్లారెడ్డిపేట/ చందుర్తి/ తంగళ్లపల్లి: జిల్లావ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలుచోట్ల కుంకుమపూజలు, ప్రత్యేకపూజలు, అన్నదానాలు నిర్వహించారు. మండపాల్లో పలువురు నాయకులు, అమ్మవారికి పూజలు నిర్వహించారు. సిరిసిల్లలోని మార్కెట్ ఏరియాలో, మార్కండేయ నగర్‌లోని జగదాంబ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో..



సిరిసిల్లకల్చరల్: మార్కెట్ ఏరియాలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



ముస్తాబాద్‌లో పూజలు చేస్తున్న మహిళలు



తంగళ్లపల్లిలో ..



గంభీరావుపేట: మండలకేంద్రం నుంచి నర్మాలకు వెళ్లే ప్రధాన రోడ్డుపై విద్యుత్ తీగల కింద పెరిగిన చెట్లను నరికేశారు. అయితే చెట్ల కొమ్మలను తొలగించకుండా రోడ్డుపక్కనే ఉంచడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రి సమయంలో ఎదురెదురుగా వాహనాలు వస్తే చెట్ల కొమ్మలు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. నరికి వేసిన చెట్ల కొమ్మలను వెంటనే తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

–పిట్ల రఘు, గంభీరావుపేట

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రుషిక, సెస్, ఏఈ గంభీరావుపేట సెల్‌నంబర్ : 9440814082

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

## సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడఅర్బన్: నందికమాన్ వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో..



చందుర్తిలో సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడకు యారన్ నూలు డిపో మంజూరు చేయడంపై హర్షం వ్యక్తంచేస్తూ నందికమాన్ వద్ద అర్బన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, కదిరె రాజు కుమార్, పండగ ప్రదీప్, ఎర్రం ఆగయ్య, దేవరాజు, వంకాయల భూమయ్య, గాలిపెల్లి స్వామి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వ విప్ శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో యారన్ డిపో మంజూరుకు కృషిచేశారన్నారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, కొండం రాజిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, మహేశ్‌రెడ్డి, బాను, ప్రశాంత్, కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: నూలు డిపో ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నూలు డిపో కోసం రూ.50కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, వైస్‌చైర్మన్ గుండాటి రాంరెడ్డి, డైరెక్టర్లు సూడిద రాజేందర్, మర్రి నారాయణరెడ్డి, బాలయ్య, రవీందర్, ధరావత్ గణపతి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: నిమ్మపల్లి చేనేత సహకార సంఘం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బద్దెపూరి రవి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, గంగాధర్, రుక్మిణి, ప్రభాకర్, మానుక సత్యం, చారి, పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి: మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టె ప్రభాకర్, చిలుక భూమేశ్, కనుకయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పీసీసీ కార్యదర్శులు తర్రె లింగం, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, కట్కూరి దాసు, పల్లి గంగాధర్, గంగి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన భూమిని ధరణిలో చేర్చండి



మంత్రి సీతక్కకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారంలోని 601 సర్వే నంబర్‌లో 40 ఏళ్ల క్రితం రెండు ఎకరాల భూమిని 75 కుటుంబాలకు కేటాయించగా దానిని ధరణిలో ఎక్కించడం లేదని రాష్ట్ర మంత్రి సీతక్కకు బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీతక్క జిల్లా అధికారులను ఆదేశించారు. సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ, ఇఫ్టూ రాష్ట్రఅధ్యక్షుడు కె.విశ్వనాథ్, ప్రగతిశీల మహిళాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ సరళ, సంజీవులు ఫిర్యాదు చేశారు.

## పెద్దఎత్తున తరలిరావాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: ఈనెల 9న జిల్లాకేంద్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టనున్న నిరసనకు పెద్దఎత్తున మాదిగలు, మాదిగ ఉపకులాలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. పట్టణంలో ఆదివారం వారు మాట్లాడారు. ఇక్కడ ఎలగందుల భిక్షపతి, మంగళి చంద్రమౌళి, బాలరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు



బోయినపల్లి: కేక్ కట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బోయినపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1991–92 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో చదివిన అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనదంగా గడిపారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–01లో చదివిన ఎస్సెస్సీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ఆనందరావు, సుధాకర్ రెడ్డి, చంద్రం, అశోక్, రవీందర్, పూర్వ విద్యార్థులు తుమ్మ రాజేందర్, మనోహర్, పల్లె సత్యం, రాజు, సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–2006 సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాలలో నిర్వహించుకున్నారు. అప్పటి రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను సన్మానించారు. వారు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.30వేలు అందజేశారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాలలో జరిగింది. 1997–98లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు.

## ఉచిత వైద్యశిబిరం



కంటి పరీక్ష చేయించుకుంటున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: తెలంగాణ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (తానా), మానేరు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, సెస్‌చైర్మన్ చిక్కాల రామారావు ప్రారంభించారు. జర్నలిస్టులకు కంటి, జనరల్ విభాగాల్లో ఉచిత పరీక్షలు మందులు అందజేశారు. ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, అభినయ్, మురళీకృష్ణ, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ సంతోష్, మానేరు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చింతోజు భాస్కర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కుమార్, కార్యదర్శి పర్కాల ప్రవీణ్‌గౌడ్, కాయితి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర సన్నిధిలో ఆదివారం భక్తులరద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటలవరకు వసతిగదుల సమాచారం.

| కాంప్లెక్స్ పేరు | ఖాళీల సంఖ్య | అద్దె రూ. |
|---|---|---|
| అమ్మవారి కాంప్లెక్స్ | 01 | 1,680 |
| భీమేశ్వర సదన్ ఏసీ | 13 | 1,344 |
| భీమేశ్వర సదన్ సూట్స్ | 0 | 1,680 |
| భీమేశ్వర గెస్ట్‌హౌస్ | 0 | 2,800 |
| నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ | 02 | 1,008 |
| నందీశ్వర నాన్‌ఏసీ | 10 | 560 |
| నందీశ్వర సూట్స్ | 0 | 2,800 |
| లక్ష్మీగణపతి కాంప్లెక్స్ | 12 | 448 |
| పార్వతీపురం స్పెషల్ | 11 | 672 |
| పార్వతీపురం సాధారణ | 08 | 336 |

- వేములవాడ

## రోడ్డు మరమ్మతు



బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్‌లో ఆదివారం గ్రామ యువకులు శ్రమదానం చేసి రహదారికి మరమ్మతులు చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు నేరుగా మానేరు వాగులోకి వెళ్లే రహదారి పాడైపోవడంతో శ్రమదానం చేసి బాగుచేశారు.

## పోలీసులకు ఫిర్యాదు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఆముదం పంటను ధ్వంసం చేసి నష్టం కలిగించారని గొట్టె శంకర్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. గ్రామ శివారులోని రెండెకరాల్లో ఆముదం పంట సాగుచేస్తున్నట్లు తెలిపాడుర. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే పంటను ధ్వంసం చేశారని విచారణ చేసి న్యాయం చేయాలని రైతు కోరాడు.

## జమ్మి గద్దె ముస్తాబు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని దసరా పండుగను పురస్కరించుకొని ఆదివారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి గద్దెను ముస్తాబు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, కమిటీ సభ్యులు జమ్మి గద్దెను ముందస్తుగా ముస్తాబు చేశారు.

## గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా లక్ష్మణ్‌గౌడ్



ముస్తాబాద్: గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ముస్తాబాద్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎల్లమ్మల లక్ష్మణ్‌గౌడ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ నీరా కేఫ్ సెంటర్‌లో ఆదివారం మంత్రి ప్రభాకర్ గౌడ్ సమక్షంలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకమైనట్లు లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా, మండల కమిటీ సభ్యులు లక్ష్మణ్‌గౌడ్‌ను అభినందించారు.

## కంపుకొడుతున్న కలెక్టరేట్



సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం సెల్లార్‌లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయి దుర్గంధం వ్యాపిస్తోంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, వెంటనే సంబంధిత అధికారలు శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## బహుమతుల అందజేత



విజేతలతో నిర్వాహకులు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో మెగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. మామిడిపల్లి జట్టు ప్రథమస్థానంలో రాగా రూ.10వేల నగదు బహుమతి, రెండో విజేత సుద్దాల జట్టుకు రూ.5వేలు నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో మెగా యూత్ సభ్యులు తాళ్లపెల్లి మధు, దుర్గం మహేశ్, ముష్కం శ్రీకాంత్, దుర్గం వినీత్, బాలసాని నితీశ్, పాలకుర్తి వాసు, శ్రీనివాస్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వేళ జాగ్రత్తగా ఉండాలి



ఎస్సై రమాకాంత్

ఎల్లారెడ్డిపేట: దసరా పండుగకు ఊరికి వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రమాకాంత్ కోరారు. ఇళ్లల్లో విలువైన నగలు, నగదు ఉంచొద్దని, బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. ఊరికి వెళ్లే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందిస్తే.. పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇంటి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమన్నారు.

### కార్యవర్గం ఎన్నిక

ముస్తాబాద్: ముస్తాబాద్ రజక యువజన శాఖ కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా తెర్లు మద్ది యాదగిరి, ఉపాధ్యక్షుడిగా దీటి కృష్ణకాంత్, ప్రధాన కార్యదర్శిగా మిడిదొడ్డి ఎల్లం, కోశాధికారిగా రాజు, కార్యవర్గ సభ్యులుగా నర్సింలు, రాజు, వెంకటేశ్, భరత్, రాహుల్, అనిల్ ఎన్నికయ్యారు.